క్లుప్తంగా

ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వార మైన ఉమామహేశ్వ క్షేత్రంలో బుధవారం టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జ అమరేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాపనాశినిగుండం వద్ద పుణ్యస్నానమాచరించి, గణపతిపూజ, అమ్మవారికి కుంకుమార్చన, శివుడికి అభిషే కాలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, అర్చకుడు వీరయ్యశాస్త్రి ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

కొల్లాపూర్: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామ చందర్‌యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. వానాకాలం సీజన్ సమీ పిస్తున్న నేపథ్యంలో రైతు భరోసాను పూర్తిస్థా యిలో అమలు చేయాలని, ఇటీవల కాలంలో మరణించిన రైతులకు బీమా డబ్బులు చెల్లిం చాలన్నారు. ఉచిత కరెంట్, సబ్సిడీ సిలిండర్లు, మహిళలకు నెలకు రూ.2,500 సహాయం, నూతనంగా వివాహాలు చేసుకున్న వారికి తులంబంగారం, ఆర్థిక సహాయం అందిం చాలని ఆయన కోరారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

పెద్దకొత్తపల్లి: దేవల్‌తిరుమలాపురం గ్రామా నికి చెందిన బొల్లె దేవేందర్‌కు సంబంధించిన గేదె బుధవారం విద్యుదాఘాతానికి గురై మృ తి చెందింది. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి బొల్లె ఉత్తయ్య వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ స్తంభం విరిగింది. గేదె మేతమేస్తూ విద్యుత్ తీగలకు తగిలి అక్కడిక క్కడే మృతి చెందింది. గేదె విలువ రూ.70 వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. పశు వైద్య అధికారి మధు మృతి చెందిన గేదెను పరి శీలించారు.

ఫిజిక్స్ అరుణ్‌కు ప్రోత్సాహక బహుమతి

నాగర్‌కర్నూల్ క్రైం: సాయుధ తెలంగాణ పోరాట యోధులు కర్న ముత్తారెడ్డి స్మారకార్థం వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర స్థాయి కవితల పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ మత సామరస్యం -భారతీ యత అనే అంశంపై రాసిన కవిత ప్రోత్సాహక బహుమతి దక్కిందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

లింగాల: మండలంలోని కొత్తచెర్వుతండాలో లంబాడాల ఆరాధ్యదైవమైన మేరమ్మ ఆలయ నిర్మాణం కోసం తండా వాసులు బుధవారం నిర్మాణ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్య క్షుడిగా మూడావత్ గణపతినాయక్, ఉపాధ్య క్షుడిగా కేతావత్ శంకర్‌నాయక్, కార్యదర్శులు అంగోతు రాములునాయక్, కాత్రావత్ హక్యనాయక్, కోశాధికారి మూడావత్ వాలు నాయక్, ప్రధాన కార్యదర్శి లాలునాయక్, సహాయ కార్యదర్శిగా అంగోతు వెంకటయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

24న విత్తన విక్రయ మేళా

లింగాల: వానాకాలంలో సాగు చేసుకునేం దుకు అవసరమైన విత్తనాల కొనుగోలుకు ఈ నెల 24న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెంలో విత్తన మేళా ఉంటుందని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలు విక్రయానికి అందుబాటులో ఉం టాయని పేర్కొన్నారు. అదే విధంగా పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు అవ గాహన కల్పిస్తారని తెలిపారు.

ఆధార్‌కార్డులు అందించాలి

కల్వకుర్తిరూరల్: పంట రుణాలు తీసుకున్న రైతులు కల్వకుర్తి పీఏసీఎస్ కార్యాలయంలో ఆధార్‌కార్డు జిరాక్స్ అందజేయాలని కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, సీఈఓ వెంకటరె డ్డిలు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. రుణమాఫీ కోసం కార్యాలయంలో అందిం చాలని కోరారు.

ఆస్పత్రి ఖర్చులకు ఆర్థికసాయం

పాన్‌గల్: మండలంలోని గోప్లాపూర్ గ్రామా నికి చెందిన మహబూబ్‌అలీ రెండేళ్ల కుమారుడి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం మంత్రి జూపల్లి తనయుడు జూపల్లి అరుణ్ రూ. 15 వేలు సమకూర్చారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందజే శారు. కార్యక్రమంలో పుల్లారావు, విండో డైరెక్టర్ సాయిప్రసాద్‌గౌడ్, దశరథం, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా బీటీ రోడ్లు

● ప్రయాణికులకు తప్పని తిప్పలు



గుంతలమయంగా మారిన మారేడుదిన్నె రోడ్డు



బీటీ కొట్టుకుపోయిన యాపట్ల రోడ్డు

పెద్దకొత్తపల్లి: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. కొన్ని చోట్ల గుంతలమయంగా రోడ్లు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తు న్నారు. పదేళ్ల నుంచి రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాలకు వెళ్లే రహ దారులు అస్తవ్యస్తంగా మారాయి.

అధ్వానంగా రహదారులు

సాతాపూర్ నుంచి యాపట్ల క్రాస్ రోడ్డు వరకు మారేడుదిన్నె గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి కంకర తేలింది. జగన్నాథపురం నుం చి యాపట్ల క్రాస్ రోడ్డు వరకు ఉన్న బీటీ రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. కొత్తపేట గ్రామానికి వెళ్లే రహదారులపై గుంతలు ఏర్ప డ్డాయి. కొల్లాపూర్ నుంచి మహాసముద్రం వెళ్లే రోడ్డు 10 కిలోమీటర్ల వరకు దెబ్బతింది. నక్కలపల్లి నుంచి వెనచర్ల గ్రామానికి వెళ్లే రోడ్డు మరింత దారుణంగా ఉంది. కల్వకోల్ నుంచి తీర్నాంపల్లి, మాధవస్వామినగర్ గ్రామాల ప్రజలు రాకపోకలకు కొనసాగించేందుకు నరకయాతన అనుభవిస్తు న్నారు. పెద్దకార్పాముల నుంచి మత్రికల్ వెళ్లే దారి కంకర తేలింది. ముష్టిపల్లి నుంచి తెలకపల్లి రోడ్డం తా గుంతలుగా ఏర్పడ్డాయి. వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రమాదకరంగా లింక్ రోడ్లు

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్ల నిర్వహణ అస్తవ్యస్తం గా ఉంది. పర్యవేక్షించాల్సిన అధికారులు కార్యాల యాలకే పరిమితం కావడంతో రోడ్లు ప్రమాదభరి తంగా దర్శనమిస్తున్నాయి. రోడ్లు గుంతలమ యంగా మారడంతో వాహనదారులు ఆం దోళనకు గురవుతున్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్లు అయినప్పటికి ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. మండలంలోని మేడిపూరు, అంతారం, గోవిందాయిపల్లి మీదుగా ఐతోల్ వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు ఎట్టిదారిపల్లి సమీపాన ప్రమా దకరంగా ఏర్పడిన గుంతలకు తాత్కాలిక మర మ్మతు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రయాణి కులు కోరుతున్నారు.



ఎట్టిదారిపల్లి సమీపంలో ఏర్పడిన గుంత

మరమ్మతు చేయాలి



మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్ల మరమ్మతు కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. గుంతలుగా వెంటనే పూడ్చాలి. వాహనాలు దెబ్బతింటు న్నాయి. అధికారులు సమస్య వెంటనే పరిష్కరించాలి.

–నర్సింహ, ప్రయాణికుడు, పెద్దకొత్తపల్లి

ప్రతిపాదనలు పంపించాం

నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. మండలం లోని పలు గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లు దెబ్బతిన్నది వాస్తవమే. మరమ్మతు కోసం ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా నిధుల మంజూరు కోసం కృషి చేస్తున్నాం. నిధులు మంజూరైన వెంటనే మరమ్మతు చేపడుతాం.

– నాగేంద్రం, ఎంపీడీఓ, పెద్దకొత్తపల్లి

తల్లిదండ్రులు దైవంతో సమానం



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

తెలకపల్లి: తల్లిదండ్రులు దైవంతో సమానమని యోగ ఆచార్య రమేష్ గురుజీ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని సీఎల్‌ఆర్ విద్యాసం స్థల్లో వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చ రల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆచార్య రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రు లకు, గురువులకు పాదపూజ నిర్వహించుకోవడం ఎంతో గొప్పవిషయమన్నారు. తల్లిదండ్రులే మనకు జన్మనిచ్చారని వారు వారిని ఉన్నతంగా చూసుకో వాలని పిల్లలకు సూచించారు. బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన గొప్ప ఆదర్శ మూర్తులని అన్నారు. ఆరోగ్యం కోసం యోగా సాధన చేయాలని చిన్నారు లకు సూచించారు. సీఎల్‌ఆర్ విద్యాసంస్థల నిర్వా హకులు, డైరెక్టర్ రాజమహేందర్, సుజీవన్‌రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులను పరిశీలించిన అధికారులు

అమ్రాబాద్: అమృత్‌సరోవర్ పథకంలో భాగంగా అభివృద్ధి చేసిన చెరువులను బుధవారం ఈజీఎస్ డీఆర్‌పీ పవన్, వాటర్‌షెడ్ పీఓ క్రాంతిలు పరిశీలిం చారు. అమ్రాబాద్ లోకేశ్వరం చెరువు, మాధవా నిపల్లి, లక్ష్మాపూర్(బీకే) తదితర చెరువులను సంద ర్శించారు. అమృత్‌సరోవర్ పథకంలో భాగంగా గతంలో చెరువుల పూడికతీత, మరమ్మతు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం చెరువులు ఎలా ఉన్నాయో పరిశీలించినట్లు వారు తెలిపారు. వారి వెంట ఈసీ రేణయ్య, టీఏ అంజనేయులు ఉన్నారు.



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

ఘనంగా అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం

మన్ననూర్: గ్రామంలో బుధవారం అంతర్జాతీయ కుటుంబ దినోత్సవంను ఘనంగా నిర్వహించుకు న్నారు. గ్రామంలోని సంబు వెంకటరమణ కుటుం బ సభ్యులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుం టు సంతోషం వ్యక్తం చేశారు. ఏది ఏమైన ఉమ్మడి కుటుంబంలో ఉన్నంత సంతోషం చిన్న కుటుం బాల్లో ఉండదని వివరించారు. ఎంతటి కష్టాలనైన ఉమ్మడిగా ఉన్నప్పుడు సునాయసంగా ఎదుర్కొగ లుగుతామని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మూడు తరాల వారు కలిసి ఫొటోలు దిగారు. అనంతరం స్వీట్లు పంచుకుని, సహపంక్తి భోజ నాలు చేసి సంతోషం పంచుకున్నారు.



కలుసుకున్న ఉమ్మడి కుటుంబ సభ్యులు

కమ్యూనిటీ భవనం పూర్తయ్యేనా?



పెద్దముద్దునూర్‌లో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనం

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని పెద్దముద్దు నూర్‌లో ఐదేళ్ల కిందట కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ పనులను చేపట్టి స్లాబ్ వరకు చేసి వదిలేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి చొరవ తీసుకొని అసంపూర్తి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు.

వేసవి శిబిరాల ఏర్పాటులో వివక్ష

వీపనగండ్ల: జిల్లాలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడల క్యాంపుల ఏర్పాటులో కొల్లా పూర్ నియోజకవర్గానికి చెందిన మూడు మండలాలను ఎంపిక చేయకపోవడంతో పలువురు క్రీడాకారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో క్రీడలపై యువతకు ఆసక్తి కల్పించాలన్న ఉద్దేశంతో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, యోగా తదితర వాటిలో వనపర్తి నియోజకవర్గానికి చెం దిన మండలాలనే ఎంపిక చేసి వీపగండ్ల, చిన్నంబావి, పాన్‌గల్ మండలాలను ఏ ఒక్క క్రీడకు ఎంపిక చేయలేదని వాపో యారు. కొన్ని మండలాల్లో ఒకటి, రెండు క్రీడలకు సంబంధించిన క్యాంపులను కూడా ఏర్పాటు చేశారు.

ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మూడు మండ లాల్లో వేసవి క్రీడల క్యాంపులను ఏర్పాటు చేయించాలని పలువురు క్రీడాకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్ప్రింక్లర్లు పంపిణీ చేయాలి

కోడేరు: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో స్ప్రింక్లర్లు కోసం డీడీలు కట్టిన వెంటనే పంపిణీ చేయాలని రైతులు పర్వ తాలు, నాగేష్, బాలస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం కిం దట డీడీలు చెల్లించి హార్టికల్చర్ అధికారు లకు ఇచ్చినా ఇంత వరకు స్ప్రింక్లర్ల అంద జేయలేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వానాకాలం సీజన్‌లోనైనా స్ప్రింక్లర్లు పంపిణీ చేయాలని రైతులు కోరు తున్నారు.

ఉపాధి కూలీలకు అవగాహన

వెల్దండ: మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హమీ కూలీలకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వడదెబ్బ, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలను కళాకారులు ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు భాస్కర్, జల్లి కృష్ణ, శివనాగులు, నరేందర్, శివ, సిక్కిం దర్, పార్వతమ్మ, ఆస్మా, రేణుక, తది తరులు ఉన్నారు.

ఎద్దును తప్పించబోయి ఒకరికి గాయాలు

తెలకపల్లి: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన బుధవారం చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన భాస్కర్ బుధవారం రాత్రి పొలం నుంచి బైక్‌పై ఇంటికి వస్తుండగా నక్కలవాడిక సమీపంలోని బొగ్గులబట్టి వద్ద ఎద్దును తప్పించబోయి బైక్‌పై నుంచి కిందపడి గాయపడ్డాడు. వైద్యం కోసం నాగర్‌క ర్నూల్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

ఆస్పత్రికి వృద్ధురాలి తరలింపు

నాగర్‌కర్నూల్ క్రైం: అపస్మారక స్థితిలో పడి ఉన్న వృద్ధురాలును జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఏఎస్‌ఐ వజ్రం తెలిపిన వివ రాల ప్రకారం గుర్తుతెలియని వృద్ధురాలు జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం వెనుక రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నీరసించింది. గమనించిన స్థానికులు రాత్రి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలిని చికిత్స నిమిత్తం జన రల్ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా మహాపడిపూజ

తాడూరు: మండల కేంద్రంలోని కొమ్ముగుట్ట ధర్మ శాస్త్ర దేవాలయ ఆవరణలో బుధవారం రెండో వార్షికోత్సవ మహాపడిపూజ బ్రహ్మోత్సవాలు భక్తిశ్ర ద్ధలతో కొనసాగాయి. ఉదయం నుంచే దేవాలయ అలంకరణ, అభిషేకం, మహాస్తోత్రం కార్యక్రమా లను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అభిషేకాలు, యజ్ఞం, వేదమంత్రోత్సవాల నడుమ కొమ్ముగుట్ట ప్రాంతమంతా అయ్యప్పనామస్మరణ మార్మోగింది. భక్తులకు తాగునీరు, భోజన వసతి కల్పించారు. పూజారి అనురూపశర్మ, ఆలయ ధర్మ కర్త అనుపటి శ్రీనివాసులు, కృష్ణయ్య, అలివేలు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న పూజారులు

నర్సుల సేవలు వెలకట్టలేం



పెద్దకొత్తపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సులను సన్మానిస్తున్న క్లాస్‌మెట్ సభ్యులు

పెద్దకొత్తపల్లి: ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వర్తి స్తున్న నర్సులను అంతర్జాతీయ నర్సుల దినోత్స వాన్ని పురస్కరించుకొని క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యం లో సన్మానించారు. క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర నాయ కురాలు శోభ మాట్లాడుతూ నర్సుల సేవలు వెల కట్టలేనివి అన్నారు. కరోనా సమయంలో వారి సేవ లను ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. వైష్ణవి, లక్ష్మీనర్సింహగౌడ్, శ్రీనివాసులు, సంపత్, నర్సులు భాగ్యమ్మ, వెంకటమ్మ, మణెమ్మ, జ్యోతి, స్వప్న పాల్గొన్నారు.



కల్వకుర్తిలో

కల్వకుర్తిరూరల్: రోగులకు సేవలు అందించడంలో నర్సుల పాత్ర మరవలేమని క్లాస్‌మెట్ క్లబ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనర్సింహరావు అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆస్పత్రిలో క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిం టెండెంట్ శివరాం హాజరై వారిని నర్సులను సన్మా నించారు. కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడు రాజేందర్, జిల్లా బాధ్యులు శ్రీధర్, ఉపాధ్యక్షుడు కొండూరు కృష్ణయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కోటి ఆశలతో సాగుకు సన్నద్ధం

అమ్రాబాద్: వర్షాభావ పరిస్థితులతో సరిపడా పం టల దిగుబడి లేక నిరాశతో ఉన్న రైతులకు ఈ యేడు ముందస్తుగా ప్రస్తుతం కురిసిన వర్షాలతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కోటి ఆశ లతో వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. అమ్రాబాద్ ఉమ్మడి మండల వ్యాప్తంగా (పదర, అమ్రాబాద్) 25 వేల ఎకరాల సాగుభూమి ఉంది. మూడు సంవత్సరాలుగా పంటల దిగుబడులు తగ్గిపోయి రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు పూర్తిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. కొంత మంది రైతులు దుక్కులు దున్నుతుండగా మరికొంత మంది రైతులు వ్యవసాయ పొలాల్లో చెత్త తీయడం, నలి కుప్పలు కాల్చడం, వివిధ పనుల్లో బిజీగా గడుపు తున్నారు.



అమ్రాబాద్ సమీపంలో వ్యవసాయ పొలాన్ని దున్నుతున్న ట్రాక్టర్లు

ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికావు

మన్ననూర్: అచ్చంపేట పట్టణంలో ఇరువర్గాల మధ్య వ్యక్తి గతంగా జరిగిన ఘర్షణకు ఎలాంటి సం బంధం లేని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణపై ఆరోప ణలు చేయడం సరికాదని మండల కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం, ఎంపీటీసీ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకటరమణ, సత్యనారాయణలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకరి బాల్‌రాజ్ ఇంటిపై జరిగిన దాడి పూర్తిగా వ్యక్తిగతమని, రియల్ ఎస్టేట్ వ్యవహారంలో చోటు చేసుకున్న ఘర్షణ అని ఈ విషయం అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రజలం దరికి తెలుసన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు రాజ కీయ దురుద్దేశంతో నీతి మాలిన చర్యలకు ఒడిగ డుతూ ఎమ్మెల్యేను బాధ్యుడిని చేస్తూ తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. మరోమారు తప్పుడు ఆరోపణలు చేయకుండ ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు నిజనిజాలను తెలు సుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఎమ్మెల్యే వంశీకృష్ణపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరు కోమని హెచ్చరించారు.

అచ్చంపేట: పట్టణంలోని సాయినగర్‌లో జరిగిన ఘటనను మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజ కీయం చేస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు. బుధవారం పట్టణంలోని వారు విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ ప్లాట్ల విషయం లో జరిగిన గొడవలను ఎమ్మెల్యే వంశీకృష్ణకు సం బంధం ఉందని అనడం సరికాదన్నారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, ఎన్‌ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్య క్షుడు మహబూబ్ అలీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిం తల రాజగోపాల్, చెన్నకేశవులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అలంకారప్రాయంగా డిండి ప్రాజెక్టు కుడికాల్వ

ఉప్పునుంతల: డిండి ప్రాజెక్టు నిర్మాణంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన భూములు ముంపు నకు గురైనా సాగునీరు అందించే విషయంలో తీరని అన్యాయం చేస్తున్నారు. కనీసం ప్రాజెక్టు దిగువన అనుకూలంగా ఉన్న గ్రామాలకు కూడా సాగునీరందించే విషయంలో వివక్షత చూపిస్తు న్నారు. అందుకు నామమాత్రంగా చేపట్టిన ప్రాజెక్టు కుడి కాలువ పనులే నిదర్శనం. పదేళ్ల కిందట రూ. 1.50 కోట్లు జపాన్ నిధులతో ఉప్పునుంతల మండ లంలోని లత్తీపూర్, వడ్డెర గుడిసెలు, గువ్వలోనిపల్లి శివారులోని 330 ఎకరాల పాలమూరు జిల్లా ఆయ కట్టుకు సాగునీరందించాలనే లక్ష్యంతో డిండి ప్రాజెక్టు కుడికాల్వను ఏర్పాటు చేశారు. మొత్తం ప్రాజెక్టు సామర్థ్యం 32 అడుగులు కాగా ప్రాజెక్టులో 16 అడుగులు నీరు ఉంటేనే కుడి కాల్వకు నీరం దేలా ప్రాజెక్టు మధ్యలో నుంచి కాల్వను తీశారు. కాల్వ పనుల తీరు చిన్నపాటి కుంట కింది కాల్వ మాదిరిగా ఉంది. కాల్వ కూడా నాసిరకంగా చేయ డంతో పట్టుమని పదేళ్లు గడవక ముందే అక్కడ క్కడ పగుళ్లు వచ్చాయి. కాల్వ వెంట నీరు వదిలినా నీరు ఎక్కిపారే పరిస్థితి ఉంది. సిమెంట్ కాల్వ వడ్డెర గుడిసెల వరకు తీసి వదిలేయడంతో గువ్వ లోనిపల్లి సమీపంలోని మట్టి కాల్వ వెంట మర్రికుం టలోకి కూడా నీరు వెళ్లని పరిస్థితి నెలకొంది. ప్రాజెక్టు కుడికాల్వ నిర్వహణ, నీటి విడుదలపై నల్గొండ జిల్లా అధికారుల అజమాయిషీ ఉండటం, ఈ ప్రాంత అధికారులు, ప్రజాప్రతినిధుల పట్టింపు లేకపోవడంతో కుడి కాల్వ వెంట కూడా సాగునీరు సరిగారాని రాదని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిం డినా పంటలు పండించుకోగలమనే నమ్మకం ఆయ కట్టు రైతుల్లో లేదు. ఇప్పటివరకు ఒక్క సీజన్ లోనైనా కాల్వ నీటితో పూర్తిస్థాయిలో పంటలు పం డించుకోలేదని ఆయకట్టు రైతులు ఆవేదన చెం దుతున్నారు. ఇప్పటికైనా పాలకులు శ్రద్ధవహించి రైతుల పక్షాన పోరాడి కుడికాల్వ ద్వార నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీరందేలా కృషిచేయాలని రైతులు కోరుతున్నారు.



డిండి కుడి కాల్వ

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

పాన్‌గల్: మండల కేంద్రంలో తాగునీటి ఇబ్బందు లను మంత్రి జూపల్లి సహకారంతో పరిష్కరించి నట్లు స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు హైమావతి, మండల కాంగ్రెస్ నాయకులు రాముయాదవ్, బ్రహ్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని పలు కాలనీల్లో నూతన బోరు మోటార్లను బిగించినట్లు వారు పేర్కొన్నారు. మండల కేంద్రం లో తాగునీటి ఇబ్బంది ఉన్న విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకవెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన ప్రత్యేక నిధులను మంజూరు చేశారన్నారు. మండల కేంద్రంలోని మోమినవాడ, తెలుగు వాడలో 5 హెచ్‌పీ, పోలీస్ స్టేషన్ సమీపం లో 7 హెచ్‌పీ బోరు మోటార్లను బిగించి తాగునీటి ఇబ్బందులు తొలగించామన్నారు. నీటి ఇబ్బందిని తలెత్తకుండా మంత్రి సహకారంతో రెండు నూతన బోర్లను డ్రిల్లింగ్ చేయిస్తామన్నారు. తాగునీటి సమ స్యను పరిష్కారించడంపై మండల కేంద్రం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో బిచ్చన్న, వడ్డెపరశురాం, నిరంజన్‌యాదవ్, బాల్‌రాజు, రాము పాల్గొన్నారు.



బోర్ మోటార్‌ను బిగిస్తున్న నాయకులు